ఓట్ల లెక్కింపుపై అప్రమత్తం

- ఏజెంట్లు, అభ్యర్థులు సమన్వయం చేసుకోవాలి
- ఎగ్జిట్ పోల్స్‌తో అయోమయానికి లోనుకావద్దు
- 2018లో ఎగ్జిట్‌పోల్స్ బోల్తా
- హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తాం
- ఉత్సవాలకు సిద్ధంగా ఉండండి
- పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆదివారం కౌంటింగ్ ఏజెంట్లు సమన్వయంతో వ్యవహరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పార్టీ ఏజెంట్లకు, అభ్యర్థులకు సూచించారు. శనివారం పార్టీ కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కౌంటింగ్ సందర్భంగా ఎక్కడైనా అనుమానం ఉంటే సదరు పోలింగ్ స్టేషన్‌లో రీకౌంటింగ్ కోసం రిటర్నింగ్ అధికారిని కోరవచ్చని, ఎన్నికల ప్రవర్తనా నియావళికి లోబడి ఏజెంట్లు వ్యవహరించాలన్నారు.

ఎగ్జిట్‌పోల్స్‌పై హైరానా వద్దు

పోలింగ్ ముగిసినప్పటి నుంచి వెలువడుతున్న ఎగ్జిట్ పోల్స్‌పై పార్టీ శ్రేణులు, అభ్యర్థులు, ఏజెంట్లు అయోమయానికి లోనుకావాల్సిన అవసరం లేదని కేటీఆర్ స్పష్టంచేశారు. కొంతమంది అభిప్రాయాలు తీసుకొని సర్వేలు నిర్వహించి, 4 కోట్ల ప్రజల అభిప్రాయాన్ని అంచనా వేయటం కష్టమని గత అనుభవాలు చెప్తున్నాయని గుర్తుచేశారు. 2018లోనూఎగ్జిట్‌పోల్స్ బీఆర్ఎస్ అసాధారణ విజయాన్ని అంచనా వేయలేకపోయాయని చెప్పారు.ఇటీవల పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని దాదాపు అన్ని ఎగ్జిట్‌పోల్స్ చెప్పాయని, సర్వేలను తుత్తునియలు చేస్తూ అక్కడ మమతా బెనర్జీ విజయం సాధించారని గుర్తుచేశారు.

హ్యాట్రిక్ లోడింగ్ 3.0 : కేటీఆర్

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ట్వీట్ ఆ పార్టీ కార్యకర్తల్లో రెట్టించిన ఉత్సాహాన్ని నింపింది. ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నేలా కేటీఆర్ ఎక్స్ (ట్విటర్) వేదికగా చేసిన ట్వీట్ గులాబీవనంలో జోష్ తీసుకొచ్చింది. 'హ్యాట్రిక్ లోడింగ్ 3.0.. గెట్ రెడీ టు సెలబ్రేషన్స్ గైస్' అంటూ లోడ్ చేసిన గన్‌ను గురిపెడుతూ మంత్రి కేటీఆర్ పెట్టిన పోస్టు నిమిషాల్లో వైరల్‌గా మారింది. ఎక్స్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ఏ సోషల్ మీడియా వేదికల్లో చూసినా ఈ ఫొటోనే ట్రెడింగ్‌లో ఉన్నది. ఇది గంటలోనే 4.46 లక్షల వ్యూస్‌ను సొంతం చేసుకోగా.. 20వేలకు పైగా లైక్స్ వచ్చాయి. ఇక వేలాది మంది నెటిజన్లు కామెంట్లు, రీ ట్వీట్లు చేశారు. లక్షలాదిమంది ఈ ఫొటోను వాట్సాప్ స్టేటస్‌లుగా పెట్టుకుంటున్నారు.

బాన్సువాడలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

బీఆర్ఎస్ గెలుపు పక్కా

- కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయం
- అఖండ మెజార్టీతో అధికారంలోకి..
- సుస్థిర పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- ఎగ్జిట్‌పోల్స్ ఫాల్స్.. వాటిని నమ్మొద్దు
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వెల్లడి

బాన్సువాడ, డిసెంబర్ 2: ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని, 70 నుంచి 75 సీట్లు సాధించనున్నట్టు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని, ఆయన నాయకత్వంలో మూడోసారి అధికారంలోకి రాబోతున్నామని స్పష్టం చేశారు. శనివారం ఆయన కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని చెప్పారు. ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మవద్దో తెలంగాణ ప్రజలకు తెలుసని, వారికి కేసీఆర్‌పై అత్యంత విశ్వాసం ఉన్నదని అన్నారు. అందుకే గత పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారని తెలిపారు. స్థిరమైన, బలమైన ఓటు బ్యాంకు బీఆర్ఎస్‌కే ఉన్నదని చెప్పారు. కరోనాతో ప్రపంచమంతా అస్తవ్యస్తమైన తరుణంలోనూ కేసీఆర్ రాష్ట్రంలో సంక్షేమం ఆపలేదని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా చూసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నందునే కేసీఆర్ నాయకత్వంలో తామంతా అఖండ మెజార్టీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొన్ని సంస్థలు వారికి అనుకూలంగా ఉండే పార్టీలు గెలుస్తాయని ఎగ్జిట్‌పోల్స్ రూపంలో చూపిస్తున్నాయని, కానీ, ఎగ్జిట్ పోల్‌కు, ఎగ్జాస్ట్ పోల్‌కు చాలా తేడా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌ను నమ్మాల్సిన అవసరం లేదన్న సూచించారు. పోలింగ్ అయిన అరగంటకే ఫలితం ఎలా తెలుస్తుంది?, ఏ అంచనా ప్రచారం ఎగ్జిట్ పోల్స్ చేస్తున్నారు? అని ప్రశ్నించారు. అసలు ఫలితాలు ఆదివారంతో తేలిపోతాయని, నూటికి నూరు శాతం బీఆర్ఎస్ అధికారంలోకి రావడం, కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని అన్నారు. కేసీఆర్ లేకుంటే కరెంట్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో పాటు నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు ఆగిపోతాయని ప్రజలందరికీ తెలుసని అన్నారు. పేదవాడి సంక్షేమం, రైతు సంక్షేమం, ప్రాంత అభివృద్ధి నిలిచిపోతుందన్న పోచారం.. ప్రజలు ఎవరు తమ కళ్లను పొడుచుకోరని అన్నారు.

ఈమెలా ఆలోచించేవారు లక్షల మంది..

'నేను బాన్సువాడలోని ఓ పోలింగ్ బూత్‌లోకి వెళ్లి వస్తున్న క్రమంలో రాజవ్వ అనే వృద్ధురాలు తారసపడింది. సారూ, నన్ను గుర్తుపట్టినవా? అంటే గుర్తుపట్టిన అని చెప్పిన. మేం కడుపునిండా అన్నం తినేలా చేసిండ్రు. మేము మిమ్మల్ని ఎట్ల మర్చిపోతం. కారుగుర్తుకు ఓటేసిన. వేరోళ్లు పైసలు ఇస్తే కూడా తీసుకోలేదు' అని రాజవ్వ చెప్పిందని స్పీకర్ వివరించారు. ఇలా లక్షల మంది ఆశీర్వాదం కేసీఆర్‌పై ఉన్నదని, డబ్బులు పంచినంత మాత్రాన ఓట్లు పడ్డాయని, తామే గెలుస్తున్నామని కొందరు చెప్పుకోవడం సరికాదని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉత్తుత్తి హామీలను ప్రజలు నమ్మలేదని అన్నారు.

ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఫాల్స్ సర్వేలే

- మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే
- సాగర్‌పై ఏపీ సర్కారు తీరు సరికాదు
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఫాల్స్ సర్వేలని, అవేవీ నిజం కావని అన్నారు. శనివారం ఆయన నల్లగొండలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. సర్వేలన్నీ కొన్నిసార్లు బూమరాంగ్ అవుతాయని తెలిపారు. ఆదివారం నిర్వహించే కౌంటింగ్‌లో బీఆర్ఎస్ ప్రభంజనం వీస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది తమ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై దండయాత్ర చేసి 13 గేట్లను అక్రమించుకోవడం దుర్మార్గపు చర్య అని, దీన్ని తీవ్రమైన అంశంగా పరిగణిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టు ఆంధ్రా మెయింటెనెన్స్‌లో, సాగర్ జలాశయం తెలంగాణ నిర్వహణలో ఉన్నదని తెలిపారు. కానీ.. ఏపీ ప్రభుత్వం ఇలా దురాక్రమణ చేయడం సరికాదని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వ తీరు రెండు రాష్ర్టాల ప్రజల సామరస్య వాతావరణానికి విఘాతం కలిగేలా ఉన్నదని అన్నారు. ఆంధ్రా సర్కారు దురాలోచనతో సాగర్ ప్రాజెక్టును ఆక్రమించుకున్నదని, కృష్ణా రివర్ బోర్డు ఆదేశించినా ఏపీ పోలీసులు వెనక్కి వెళ్లకపోవడంపై ఆయన మండిపడ్డారు. రాష్ర్టాల పరిధిలో ఉండే హక్కులను కేంద్రం చేతుల్లోకి వెళ్లే విధంగా ఏపీ ప్రభుత్వం కుట్ర చేసిందని విమర్శించారు.

కాంగ్రెస్ మార్క్ క్యాంపులు

- ఎగ్జిట్‌పోల్స్ అనుకూలం
- అయినా హస్తం నేతల్లో తొలగని అపనమ్మకం
- డీకే శివకుమార్ సారథ్యంలో కర్ణాటకకు తరలింపు..
- ఇప్పటికే బస్సులు, విమానాలు బుక్ చేసిన కాంగ్రెస్

హైదరాబాద్, డిసెంబర్ 2(నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో గెలుపుపై నమ్మకంతో 4వ తేదీన క్యాబినెట్ భేటీ ఉంటుందని సీఎం కేసీఆర్ ధైర్యంగా ప్రకటిస్తే, ఫలితాలపై నమ్మకం కొరవడిన కాంగ్రెస్‌లో అలజడి మొదలైంది. ఎమ్మెల్యే అభ్యర్థులను కర్ణాటక తరలించే ఏర్పాట్లలో తలమునకలైంది. అభ్యర్థులపై అపనమ్మకం, క్యాంపు రాజకీయాలు, డీకే శివకుమార్ పెత్తనం, గెలుపుపై ధీమా లేకపోవడం.. ఇలా పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చిన ఎగ్జిట్‌పోల్ ఫలితాలను ఆ పార్టీ కీలక నేతలు కూడా విశ్వసించడం లేదని తెలిసింది. ఓటరు తీర్పుపై ఎవరూ అంచనా వేసే పరిస్థితి లేదని, అలాంటప్పుడు ఎగ్జిట్‌పోల్ ఫలితాలను గుడ్డిగా నమ్మే పరిస్థితి లేదని అంటున్నారు. వాస్తవ ఫలితాలు, ఎగ్జిట్ పోల్ ఫలితాలకు భిన్నంగా ఉంటాయనే అభిప్రాయం కాంగ్రెస్‌లో వ్యక్తమవుతున్నది.

కర్ణాటక తరలించే యోచన

ఫలితాలు వెల్లడైన మరుక్షణమే ఎమ్మెల్యేలను ప్రత్యేక విమానాలు, బస్సుల ద్వారా కర్ణాటక తరలించేందుకు కాంగ్రెస్ సన్నాహాలు చేస్తున్నది. ఇందుకోసం ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేసినట్టు సమాచారం. ఫలితాలు వెల్లడి కాగానే హైదరాబాద్ రావాలని ఆదేశించింది. దీనికితోడు ప్రతి లెక్కింపు కేంద్రంలోనూ అభ్యర్థికి తోడుగా ఢిల్లీ నుంచి వచ్చిన దూత కాపలా ఉండేలా ఏర్పాట్లు చేసింది.

డీకే చేతుల్లోకి తెలంగాణ కాంగ్రెస్

ఫలితాలకు ముందే తెలంగాణ కాంగ్రెస్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చేతుల్లోకి వెళ్లిపోయింది. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్, భట్టి, కోమటిరెడ్డి.. ఇలా కీలక నేతలందరూ డమ్మీ అయిపోయారు. ఇప్పటికే కర్ణాటక నుంచి వచ్చి హైదరాబాద్‌లో మకాం వేసిన డీకే.. ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఎమ్మెల్యేల తరలింపుపై దృష్టిసారించారు. మెజారిటీ మార్కుకు కాస్తా అటూ ఇటుగా సీట్లు గెలిస్తే.. ఎమ్మెల్యే అభ్యర్థులను వెంటనే కర్ణాటక తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం కర్ణాటకలో రిసార్టులు, ఫైవ్‌స్టార్ హోటళ్లను బుక్ చేసినట్టు తెలిసింది.

మూడోసారి అధికారం బీఆర్ఎస్‌దే

- 70కి పైగా సీట్లతో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్
- ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్ పైశాచిక ఆనందం
- బీఆర్ఎస్ శ్రేణులు విజయోత్సవాలకు సిద్ధం కావాలి
- బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్

తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న దాసోజు శ్రవణ్. చిత్రంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీకి మూడోసారి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 70 సీట్లకి పైగా గెలుపొంది వరుసగా మూడోసారి అధికారంలకి రాబోతున్నదని పార్టీ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ ధీమా వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరిస్తుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా అని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎగ్జిట్ పోల్స్, ఎక్సయిట్ పోల్స్‌కి ఎప్పుడూ తేడా ఉంటుందని, 2 కోట్ల 32 లక్షల మంది ఓట్లు వేస్తే 26 వేల మంది శాంపిల్స్ తెచ్చి తెలంగాణ మొత్తం ఇలా ఉన్నదని చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. ప్రజలను అయోమయంలోకి నెట్టేసి రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పైశాచిక ఆనందం పొందుతున్నదని విమర్శించారు. కేసీఆర్ ప్రగతి భవన్ ఖాళీ చేస్తున్నారని, రేవంత్ ఇంటి వద్ద భద్రత పెరిగిందని, కొత్త సున్నాలు వేస్తున్నారని సోషల్ మీడియాలో చిల్లర ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తీరు 'ఆలు లేదు, చూలు లేదు.. కొడుకు పేరు సోమలింగం' అన్నట్టు ఉన్నదని ఎద్దేవా చేశారు. ఫలితాలు రాకుండానే కాంగ్రెస్ పార్టీ పోర్టుఫోలియోల పంచాయితీలు పెట్టుకొని లేకితనాన్ని చూపిస్తున్నదని విమర్శించారు. ఈ నెల నాలుగున కేసీఆర్ క్యాబినెట్ సమావేశం ఎలా పెడతారని సోషల్ మీడియాలో రేవంత్‌రెడ్డి ప్రచారం చేయిస్తున్నారని, అసలు రేవంత్‌కు ప్రజాస్వామ్య పద్ధతులు తెలుసా? అని ప్రశ్నించారు. ఫలితాలతో నిమిత్తం లేకుండా ఏ ముఖ్యమంత్రి అయినా క్యాబినెట్ సమావేశం పెట్టాలని, పద్ధతి ప్రకారమే తర్వాత కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

కాంగ్రెస్ చిల్లర బుద్ధి

తమ ప్రభుత్వ పదవీకాలం జనవరి 16 వరకూ ఉన్నదని, ఇంతమాత్రం సోయిలేకుండా రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని శ్రవణ్ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి దద్దమ్మ అని, అయనకేమీ తెలియదని.. కనీసం మంత్రిగా పనిచేసిన ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సీనియర్ నేత భట్టి విక్రమార్క వంటి నాయకులైనా చెప్పాలి కదా? అని పేర్కొన్నారు. అవుట్ ఆఫ్ టర్మ్‌లో కాంట్రాక్టర్లకు రూ.6 వేల కోట్ల బిల్లులు ఇప్పించారని ఈసీకి కాంగ్రెస్ లేఖ రాయడాన్ని శ్రవణ్ తప్పుబట్టారు. ఎన్నికల నగారా మోగిన తర్వాత పాలన ఎలక్షన్ కమిషన్ ఆధీనంలో ఉంటుందని, చీఫ్ ఎలక్షన్ కమిషన్ అధ్వర్యంలో బ్యూరోక్రసీ నడుస్తుందని తెలిపారు. ఇంతమాత్రం సోయి లేకుండా ఇలాంటి చిల్లర లేఖలు రాయడం, కాంగ్రెస్ పార్టీ చిల్లర బుద్ధికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. కర్ణాటక గద్దలు, ఏపీ నుంచి పచ్చపార్టీ గద్దలు, ఢిల్లీ గద్దలు తెలంగాణను కమ్మేసే ప్రయత్నం చేస్తున్నారని, ఇక్కడున్న నాయకులకు చేతకాకనే అక్కడి వాళ్లు వస్తున్నారని మండిపడ్డారు. రెండు దఫాలుగా సీఎం కేసీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని, మరోసారి ఆ అభివృద్ధి, సంక్షేమం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, అది ఆదివారం ఫలితాలతో వెల్లడవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజలతో కేసీఆర్‌ది పేగు బంధమని, ఎవరెన్ని కుట్రలు చేసినా, ఎంతమంది తెలంగాణపై దండయాత్రకు వచ్చినా.. బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్ విజయమని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారని, బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

469 కోట్ల సొత్తు స్వాధీనం

11,859 కేసులు నమోదు

హైదరాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈసీ నిబంధనల ప్రకారం.. అక్టోబర్ 9 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రూ.469.63 కోట్ల విలువైన సొత్తు స్వాధీన పర్చుకొని 11,859 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు తెలంగాణ పోలీసుశాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. రూ.241.52 కోట్ల నగదు సీజ్‌చేసి, 241 కేసులు, రూ.13.36 కోట్ల విలువైన మద్యం స్వాధీనం చేసుకొని 11,195 కేసులు నమోదు చేసినట్టు వెల్లడించింది. రూ.22.17 కోట్ల విలువైన మత్తు పదార్థాలు, రూ.175.95 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.16.63 కోట్ల విలువైన ఉచితాలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించింది. 2018 ఎన్నికల్లో కేవలం రూ.103 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకొని రెండువేలకుపైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

ఇటీవల సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు స్వాధీనం చేసుకొన్న నగదు

2018, 2023 ఎన్నికల మధ్య వ్యత్యాసం

స్వాధీన సొత్తు	2018	2023	వ్యత్యాసం
నగదు	రూ.97,33,61,072	రూ.241,52,09,897	248%
మద్యం	రూ.2,38,92,194	రూ.13,36,05,235	559%
ఆభరణాలు	రూ.32,15,8,130	రూ.175,95,58,778	5,472%
డ్రగ్స్	రూ.42,21,802	రూ.22,17,13,972	5,252%
ఉచితాలు	రూ.52,8,955	రూ.16,63,02,398	31,440%
మొత్తం	రూ.103,41,62,153	రూ.469,63,90,280	454%

మోదీ హయాంలో రైల్వేలు సర్వనాశనం: ఖర్గే

న్యూఢిల్లీ : మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం రైల్వేలను నాశనం చేయడానికి వచ్చిన ఏ అవకాశాన్నీ వదులుకోలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. తాజా రైల్వే పర్ఫామెన్స్ రిపోర్ట్‌పై ఆయన స్పందిస్తూ.. కొత్త రైళ్లకు జెండా ఊపుతూ మోదీ స్టంట్లు చేస్తున్నారని, సామాన్యుల భద్రత పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. బాలాసోర్‌లో జరిగిన రైళ్ల ప్రమాదాల వంటివి తరచూ జరుగుతున్నప్పటికీ, 'కవచ్' రక్షణను కనీసం ఒక కిలోమీటరుకైనా అదనంగా కల్పించలేదని మండిపడ్డారు. ఇదిలావుండగా, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల మాట్లాడుతూ.. దేశీయంగా అభివృద్ధిపరచిన ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ కవచ్‌ను 1,500 కిలోమీటర్ల ట్రైన్ రూట్‌లో సంపూర్ణంగా అమర్చినట్టు తెలిపారు.

క్యాంపుల కోసం ఎవరూ ఫోన్ చేయలేదు: డీకే

బెంగళూరు, డిసెంబర్ 2: కాంగ్రెస్ అభ్యర్థుల కోసం కర్ణాటకలో క్యాంపులు ఏర్పాటుచేయాలని తనను ఎవరూ కోరలేదని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ శనివారం పేర్కొన్నారు. రాజ్యసభ ఎన్నికల సమయంలో 2017లో గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసం రిసార్టులు, హోటళ్లలో క్యాంపులు ఏర్పాటు చేసినట్టు.. ఈసారి ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం డీకే శివకుమార్‌కు సూచించినట్టు వార్తలు వచ్చాయి. ఒకవేళ గుజరాత్ పరిస్థితే ఎదురైతే, అధిష్ఠానం చెప్పినట్టుగా చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.

నీటి విడుదల ఆపండి

మొదటిపేజీ తరువాయి...

కుడి కాలువలను తనిఖీ చేశారు. అనంతరం కుడికాలువ 5వ నంబర్ గేటును మూసివేయించారు. శనివారం రాత్రి వరకు 7వ నంబర్ గేటును కూడా మూసివేయాలని అక్కడి అధికారులకు సూచించారు.

సంయమనం పాటించండి: కేంద్రం

నాగార్జున సాగర్ డ్యామ్ వివాదంపై తెలంగాణ, ఏపీ రాష్ర్టాలు సంయమనం పాటించాలని కేంద్ర జల్‌శక్తిశాఖ ఆదేశించింది. నాగార్జునసాగర్ డ్యామ్ ఏపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా అక్రమించడం, కుడికాలువ గేట్లను తెరచి నీళ్లను మళ్లించడంపై తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కేంద్ర జల్‌శక్తిశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కృష్ణా జలాల పంపిణీ వివాద పరిష్కారం, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ అంశాలపై 6వ తేదీన మరోసారి సమావేశం నిర్వహించి కూలంకషంగా చర్చిస్తామని వెల్లడించారు. అప్పటివరకు ఇరు రాష్ర్టాలు సంయవనం పాటించాలని కోరారు. నీటి విడుదలకు సంబంధించి ఏపీ ఇచ్చిన ఇండెంటుపై 4వ తేదీన సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ చైర్మన్ శివనందన్‌ను ఆదేశించారు. అప్పటివరకు నాగార్జునసాగర్ కుడికాలువ నుంచి నీటి విడుదలను ఆపాలని సూచించారు. కృష్ణా జలాల పంపకంపై విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ రాష్ర్టాలకు న్యాయం చేసేందుకు వివాద పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు.

6న మరోసారి భేటీ

కేంద్ర జల్‌శక్తిశాఖ శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ నారాయణరెడ్డి పాల్గొన్నారు. అయితే ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సమావేశానికి హాజరుకాలేమని, 5వ తేదీ తరువాత సమావేశం నిర్వహించాలని కేంద్ర జల్‌శక్తి శాఖకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముందస్తుగానే లేఖ రాశారు. దీంతో 6వ తేదీన సమావేశం నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు ఇరు రాష్ర్టాలకు సమాచారం అందించింది. కృష్ణా జలాల పంపిణీ వివాద పరిష్కారం, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ అంశాలపై సమావేశంలో చర్చిస్తామని వెల్లడించింది.

ఆంధ్రా వైపు ఉన్న తెలంగాణ రక్షక దళం బోర్డును ఆంధ్రప్రదేశ్ పేరుతో మార్పు చేసిన దృశ్యం

నాగార్జునసాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు

నాగార్జునసాగర్ డ్యామ్‌పై ఆంధ్రా అధికారుల రగడ కొనసాగుతూనే ఉన్నది. నవంబర్ 30వ తేదీ రాత్రి ఏపీ అధికారులు, పోలీస్ బలగాలు దౌర్జన్యంగా కుడి కాల్వకు నీటి విడుదల చేయడంతో మొదలైన ఉద్రిక్త పరిస్థితులు శనివారం కూడా కొనసాగాయి. సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నించిన కేఆర్ఎంబీ సభ్యులు డ్యామ్‌ను సందర్శించి కుడి కాల్వకు నీటి విడుదలను నిలుపుదల చేయాలని ఆదేశించినా అక్కడి అధికారులు బేఖాతరు చేశారు. డ్యామ్‌పైన అడ్డంగా కంచెను ఏర్పాటు చేసి తెలంగాణ అధికారులను, కాపలా ఉండే ఎస్‌పీఎఫ్ బలగాలను అడ్డుకున్నందుకు గాను కేంద్రం జోక్యం చేసుకొని సీఆర్‌పీఎఫ్ బలగాలను పంపించింది. అయితే.. శనివారం డ్యామ్ వద్దకు వచ్చిన సీఆర్‌పీఎఫ్ బలగాలను ఆంధ్రా ప్రాంతం నుంచి డ్యామ్‌పైకి వచ్చేందుకు ఆ రాష్ట్ర అధికారులు అనుమతించలేదు. పైగా తెలంగాణ రాష్ట్ర అధికారులు, పోలీసులపైన ఆంధ్రా ప్రాంతం వైపు ఉన్న పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. ఆంధ్రా వైపు ఉన్న తెలంగాణ ప్రత్యేక రక్షకదళం గార్డు రూమ్‌పైన ఏర్పాటు చేసిన తెలంగాణ బోర్డును ఆంధ్రా రక్షక దళంగా రాసుకున్నారు. పరిస్థితిని చక్కదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం రెండు బెటాలియన్ల (160 మంది) సీఆర్‌పీఎఫ్ జవాన్లను శుక్రవారం పంపించింది. ఒక బెటాలియం ఆంధ్రా వైపు ఉన్న డ్యామ్ వద్దకు చేరుకున్నారు. వారిని ఆంధ్రా అధికారులు డ్యామ్‌పైకి పంపించకుండా నివారించారు. తమకు ఎటువంటి ఆదేశాలు లేవని చెప్పడంతో చేసిదేమీ లేకవారు డ్యామ్‌కు అవతల పడిగాపులు కాస్తున్నారు. శనివారం తెలంగాణ వైపు ఉన్న డ్యామ్ వద్దకు మరో సీఆర్‌పీఎఫ్ బెటాలియం చేరుకోగా వారిని అనుమతించి డ్యామ్‌పై పరిస్థితులను తెలంగాణ అధికారులు, పోలీసులు వివరించారు. తెలంగాణ పోలీస్ బలగాలను వెనుకకు పంపించారు. కాగా, కేఆర్ఎంబీ అధికారులు ఆదేశించినప్పటికీ ఏపీ అధికారులు నీటి విడుదలను ఆపలేదు. తమ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చేవరకు నీటి విడుదల ఆపటం కుదరదని తేల్చి చెప్పడంతో చేసేదేమీ లేక కేఆర్ఎంబీ సభ్యులు వెనుదిరిగారు. ఈ సందర్భంగా కేంద్ర జల వనరులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వీఎన్ రావు మాట్లాడుతూ.. వివాదాన్ని కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

tifr TATA INSTITUTE OF FUNDAMENTAL RESEARCH
(Autonomous Institution of the Department of Atomic Energy, Government of India)
Survey No.36/P, Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad - 500 046 Ph: 040-20203040 Website: www.tifrh.res.in

Extension of Due Date : Advt No.2023/11

Candidates may refer to the **Advt No.2023/11** published on 4th November 2023 for recruitment to the post of Project Clerk (A) - 05 (UR). It is informed that the due date for submission of online applications is extended till **12th December 2023.** All other terms and conditions regarding age, qualifications, experience etc will remain same. For details about Advt.notice & application procedure candidates may visit
https://www.tifrh.res.in/index.php/staff-positions/
Administrative Officer

BSNL భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) CIN: U74899DL2000GOI107739

ప్రకటన

శ్రీ బిగుట్ల సాయి వెంకట నరేష్ కుమార్, SDE,HRMS - 201002297, సంగారెడ్డి, మెదక్-బిఏ లోపని చేస్తున్న BSNL ఉద్యోగి తే.దీ. 11.08.2022 నుండి విధులకు నిరంతరాయముగా గైర్హాజరు అవుతున్నారు. ఇందుమూలంగా తెలియచేయునది ఏమనగా BSNL Rule - 36 ప్రకారం మీపై లెటర్ నెంబర్. ADMIN/03852/1300/Rule 36/01002297, Dated: 16.12.2022, ప్రకారం అభియోగ పత్రం జారీ చేయబడినది మరియు క్రమ శిక్షణ కేసుపై విచారణ పూర్తి చేయబడినది. తే.దీ. 05.08.2023న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా ERP/SBలో అందుబాటులో ఉన్న చివరి చిరునామాకు విచారణ నివేదిక పంపబడినది, దానిని తీసుకొనుటకు నిరాకరించితిరి అనే వ్యాఖ్యలుతో తిరిగి ఇవ్వబడినది, అందువలన శ్రీ బిగుట్ల సాయి వెంకట నరేష్ కుమార్, SDE గారికి ఈ పబ్లిక్ నోటీసు ద్వారా తెలియచేయడమైనది ఏమనగా క్రమశిక్షణ అధికారి ముందు మిమ్మల్ని హాజరు పరిచే అందుకు సహేతుకమైన అవకాశం ఇవ్వబడినది మరియు విచారణ నివేదికను సేకరించాలని ఆదేశించడమైనది మరియు మీరక్షణ నిమిత్తం మీవాదన ఈనోటీసు ప్రచురితమైనటువంటి తేదీ నుండి పది రోజుల లోగా సమర్పించాలని ఆదేశించడమైనది లేనిపక్షంలో మీకు మీరక్షణ నిమిత్తం చెప్పుకోవాల్సినది ఏమీలేదని భావించి మరియు BSNL CDA Rules, 2006 మరియు దాని సవరణల ప్రకారం తదుపరి తుది ఆర్డరు జారీచేయబడుతుంది.
సం /- డిసిప్లినరీ అథారిటీ,
CGMT, BSNL, తెలంగాణ టెలికాం సర్కిల్, హైదరాబాద్

FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication
OFFICE OF RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-2)
1st Floor,Triveni Complex,Abids,Hyderabad-500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX Act 1961.
RC/1193/2018 16-11-2023
Punjab National Bank (e-United Bank of India)
Versus
M/S Venkataramana Foods Unit II And Others
To
(CD 1) M/s Venkataramana Foods Unit II Rep by its Prop: Sri Mallesh Kumar Uppala S. No.113 & 115, Rajiv Nagar, Macha Bollaram, Malkajgiri (M) Alwal, Ranga Reddy-500 010.
And Also At: Flat No.208, Dathri Residency, Padmavathi Colony, Sai Nagar, Kushaiguda-500 062. **And Also At:** No.A/7/2, Electronic Complex, Kushaiguda, Hyderabad-500 062.
(CD 2) Sri Mallesh Kumar Uppala S/o Ramanaiah Mallayya,
S. No.113 & 115, Rajiv Nagar, Macha Bollaram, Malkajgiri (M) Alwal, Ranga Reddy-500 010.
And Also At: Flat No.208, Dathri Residency, Padmavathi Colony, Sai Nagar, Kushaiguda-500 062. And Also At: No.A/7/2, Electronic Complex, Kushaiguda, Hyderabad-500 062.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/323/2018 an amount of Rs 5688825.86** (Rupees Fifty Six Lakhs Eighty Eight Thousands Eight Hundred Twenty Five And Paise Eighty Six Only) along with pendentelite and future interest @ 14% Simple Interest Yearly w.e.f. **04.10.2018** till realization and costs of Rs 0 (Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **04/01/2024 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 16/11/2023
RECOVERY OFFICER
Debts Recovery Tribunal, Hyderabad (DRT-2)